RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in


సంపుటి : 13 సంచిక : 277 | మంగళవారం, మార్చి 17 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram, Guntur, Nellor, Ongole, kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో

# భాగస్వామ్యం

● ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన ● 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు ● 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం ● దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది ● ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి ● గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు ● హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు ● రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ● మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం ● ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక ● తెలంగాణ అసెంబ్లీ ● సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా





**హైదరాబాద్,మార్చి 16 :** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ మిగతా2లో...

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

# అమరజీవి పొట్టి శ్రీరాములు

### - నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,మార్చి 16 :** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మిగతా2లో...

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్దంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



2లో

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

అర గంట ముందుగానే లోపలికి అనుమతి

క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి

విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్



**అమరావతి :** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాం తంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు మిగతా2లో...

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

- బిఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,మార్చి 16 :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా2లో...



## ఒక మనిషి త్యాగం..

# ఒక జాతి గౌరవం

నివాళి అర్పించిన మంత్రి లోకేశ్



**అమరావతి :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా2లో...

# నా... మాట!

కాలం కత్తి పడితే సమరం కూడా సంకోచిస్తుంది..
సామాన్యుడి ఆవేశం కట్టలు తెంచుకుంటే
బడబాగ్నినైనా ఆహుతి చేస్తుంది..
ఎన్నో సంఘటనల వైపు నుండి,
ఎన్నో అస్తిత్వాలవైపు నుండి,
ఎన్నో వేదనల వైపు నుండి,
ఎన్నో విధ్వంసాల వైపు నుండి,
ఎన్నో అమరత్వాల వటైపు నుండి,
ఎన్నో త్యాగాల వటైపు నుండి సాగిపోతున్నా
సామాన్యులను,సర్కార్ మోసం చేస్తూ పబ్బం
గడుపుతుంది..
రేపటి రోజున అణిచివేయాబడ్డ జాతులు
తీరగాబడితే,ఏగిసిపడే కెరటలై
మీ మూలాలను కమ్మేస్తాయ్..
అగ్రకులలా పరిపాలనకు గోరిలు కడుతాయ్..
చరిత్ర పేజీలల్లో రాజకీయాలకు గౌరవం లేకుండా
పోతుంది..
ఎన్నోఏండ్ల నుండి రాజ్యాంగ ఫలాలకు దూరంగా,
బతుకులీడుస్తున్నా బడుగు,బలహీన వర్గాల
ప్రజలకు రాజకీయాలను చూస్తుంటే,
పుండుమీద కారం చల్లినట్టు అవుతుంది..

పెద్దపల్లి రాజన్న... 9848174314

# శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

● లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా


● పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు



**హైదరాబాద్,మార్చి 16 :** శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. సీఎం , మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించా రు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

● అది అమెరికా కోరిక ● శత్రువు మళ్లీ యుద్ధం మాట ఎత్తకూడదు ● అదే మా లక్ష్యం ● టెహ్రాన్ హెచ్చరిక ● ధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు.. ఆగని యుద్ధం ● చిన్నారుల మరణాలపై ఇరాన్ ఆగ్రహం ● ప్రపంచం ఆందోళన



**అమెరికా :** అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ అంతటా దాడులను ముమ్మరం చేశాయి, టెహ్రాన్, హామ దాన్ , ఇస్ఫహాన్ వంటి నగరాలపై దాడి చేశా యి, ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసు కుని ఎదురు దాడి కొనసాగుతుండగా, అనేక ఇజ్రాయెల్ నగరాల్లో నష్టం వాటిల్లినట్లు సమా చారం. ఇంతలో, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, కాల్పుల విరమణ మిగతా2లో...

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



2లో

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

**హైదరాబాద్:** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగా ణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావే శమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాల న్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతు న్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఇరాన్ కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు, తక్షణ ఉద్రిక్తతను తగ్గించే అవకాశం లేదని ఇరాన్ ఆలోచనను సూచిస్తోంది.అదే సమయంలో, ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై కొత్త దాడులను ప్రారంభించింది, సరిహద్దులో ట్యాంకులు దళాలను మోహరించింది. లెబనాన్‌లో మరణాల సంఖ్య 850కి పెరిగింది, వీరిలో 100 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ప్రపంచ మార్కెట్లకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా కనిపించే విధంగా, ఇరాన్‌తో యుద్ధం "రాబోయే కొన్ని వారాల్లో" ముగియాలని తాను ఆశిస్తున్నట్లు అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ అన్నారు.ఈ ప్రాంతం అంతటా వివాదం కూడా విస్తరించింది. యుఎస్ దౌత్య మిషన్ ఉన్న బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రాకెట్లు డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి -- బహ్రెయిన్, కువైట్, ఖతార్ సౌదీ అరేబియా డ్రోన్లు క్షిపణులను అడ్డగించాయని నివేదించాయి. పొరుగు దేశాలు తమ పౌరులపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న కొన్ని పొరుగు దేశాలు ఇరాన్‌పై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆరోపించారు.ఇజ్రాయెల్ యునైటెడ్ స్టేట్స్ నిర్వహించిన ఉమ్మడి దాడుల్లో 200 మందికి పైగా పిల్లలతో సహా వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని అరాఘ్చి అన్నారు.కొన్ని పొరుగు దేశాలు తమ భూభాగాన్ని దాడులకు ఉపయోగించుకోవడానికి అనుమతించడం ద్వారా ఇరానియన్ల హత్యను కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ దేశాల వైఖరులను వెంటనే స్పష్టం చేయాలి" అని ఆయన జోడించారు. యుద్ధం ముగియాలి కాబట్టి శత్రువులు మళ్లీ అలాంటి దాడులకు ప్రయత్నించకూడదు, ప్రస్తుత సంఘర్షణ భవిష్యత్తులో తన ప్రత్యర్థులు ఇలాంటి దాడులకు ప్రయత్నించకుండా నిరోధించే విధంగా ముగియాలని అన్నారు.విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ, కాల్పుల విరమణకు వ్యతిరేకంగా టెహ్రాన్ వైఖరి అంటే అది యుద్ధాన్ని కోరుకుంటున్నట్లు కాదు, కానీ వివాదం నిర్ణయాత్మకంగా ముగియాలని అన్నారు. "మేము కాల్పుల విరమణ కోరుకోవడం లేదని చెప్పడానికి కారణం మనం యుద్ధాన్ని కోరుకుంటున్నాం కాబట్టి కాదు, ఈసారి ఈ యుద్ధం మన శత్రువులు ఈ దాడులను పునరావృతం చేయాలని ఎప్పుడూ అనుకోని విధంగా ముగియాలి" అని అరఘ్చి అన్నారు.ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ తన దివంగత తండ్రి నియమించిన అధికారులు కొత్త నియామకాలు అవసరం లేకుండా తమ పదవుల్లోనే ఉండాలని ఆదేశిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వు జారీ చేశారు.నాయకత్వ మార్పు తర్వాత కొంతమంది అధికారులు వారి స్థితి గురించి వివరణ కోరిన తర్వాత ఈ ఉత్తర్వు వచ్చింది. "అమరవీరుడు నేరుగా నియమించిన సంస్థల కొంతమంది మేనేజర్లు అధికారుల నుండి విచారణల తరువాత, వారిలో ఎవరికీ ప్రస్తుతానికి నియామకాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం లేదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను" అని సోమవారం విడుదల చేసిన డిక్రీ పేర్కొంది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం మాట్లాడుతూ, ఖూ ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని, వీరిలో 200 మందికి పైగా చిన్నారులు ఉన్నారని, కొన్ని పొరుగు దేశాలు దాడులకు వీలు కల్పించాయని ఆరోపించారు.


# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతు బంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు.

వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదరుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



**హైదరాబాద్ ,మార్చి 16 :** ప్రజాకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. కోవిడ్-19 సమయంలో సమాజంలోని వేదన, భయం, మానవీయ కోణాలను వ్యక్తపరుస్తూ సిధారెడ్డి రచించిన 'అనిమేష' గ్రంథానికి గాను ఈ అవార్డు ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది.ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు , ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్థులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం..అమరజీవి పొట్టి శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయింపులు

- డిప్యూటి సిఎం భట్టితో బిసి మంత్రుల భేటీ

**హైదరాబాద్ ,మార్చి 15 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# గవర్నర్ ప్రసంగం గాలిలో మేడలే... బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహం ఆత్మలేని రూపం


**- ఉద్యమ చరిత్రను వక్రీకరించే కుట్ర జరుగుతోంది" కప్పాటి పాండురంగారెడ్డి**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-**హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం వాస్తవాలకు దూరంగా ఉందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించిన బతుకమ్మ లేని తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం కాదని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మకు ప్రతీక అని, దానిని విస్మరించడం ఉద్యమ చరిత్రను చెరిపివేయాలనే ప్రయత్నంగా కనిపిస్తోందని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతూ అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరిగిందని పాండురంగారెడ్డి ఆరోపించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అనే లక్ష్యాలను చూపిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న అప్పులు, నిరుద్యోగం వంటి సమస్యలకు సమాధానం చెప్పడం లేదన్నారు. జీహెచ్ఎంసీ విభజన ప్రజల సౌలభ్యం కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్ల ప్రాజెక్టులు ప్రకటిస్తూనే పేదల పునరావాసంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల అమలులో కూడా క్షేత్రస్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం కూడా దరఖాస్తుల స్వీకరణకే పరిమితమైందని, వేలాది పిటిషన్లు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం జాగృతి నిరంతరం ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకువస్తుందని కప్పాటి పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో 52 ఫిర్యాదులు, తక్షణ చర్యలు తీసుకోవాలి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**- అర్జీలు పెండింగ్‌లో పెట్టొద్దు.. ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలి కలెక్టర్**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-రంగారెడ్డి జిల్లా, మార్చి 16:**జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పిస్తారని తెలిపారు.ఆ దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించిన 29 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్‌లో విశేష సేవలు'జల వనిత' తెలగమల్ల ఆనందకు జిల్లా కలెక్టర్ సన్మానం



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 16:-**రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం చెన్నంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 'జల వనిత' తెలగమల్ల ఆనంద జల్ జీవన్ మిషన్ అమలులో చేసిన విశేష కృషికి గాను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన 'జల్ మహోత్సవ్ ప్రచార కార్యక్రమం--2026'లో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జల్ జీవన్ మిషన్ అమలులో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చేస్తున్న సేవలను గుర్తిస్తూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం ముగ్గురు మహిళా సర్పంచులు, ముగ్గురు జల వనితలు ముగ్గురు స్వయం సహాయక బృందాల మహిళలు ఎంపిక కాగా, వారిలో చెన్నంపల్లి గ్రామానికి చెందిన తెలగమల్ల ఆనంద ఒకరుగా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.జల్ జీవన్ మిషన్ అమలులో గ్రామస్థులకు తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఆమె చూపిన కృషిని గుర్తిస్తూ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం (16-03-2026) కొంగరకలాన్‌లోని ఎల్ టి ఓ సి లో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరచడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలగమల్ల ఆనంద వంటి మహిళలు గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తారని ఆయన అభినందించారు.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలు వెంటనే అమలు చేయాలి. జర్పుల దశరత్ నాయక్

**- గిరిజన భరోసా కింద ప్రతి కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలి**

**- రేవంత్ ప్రభుత్వానికి లంబాడి హక్కుల పోరాట సమితి హెచ్చరిక**




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-**ఎన్నికల సమయంలో చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.బడ్జెట్ సమావేశాల్లో "గిరిజన భరోసా" పథకం కింద ప్రతి గిరిజన కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన సూచించారు. అలాగే గిరిజన తండాల గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి తండాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.2024 చేవెళ్ల ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ హామీల్లో ఇప్పటివరకు ఒక్కటి కూడా అమలు కాలేదని దశరత్ నాయక్ విమర్శించారు. రెండున్నర సంవత్సరాల పాలనలో గిరిజనులకు తగిన న్యాయం జరగలేదని, కనీసం ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.గత ప్రభుత్వంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం వంటి చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో సేవాలాల్ భవనం నిర్మించడం, సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం వంటి కార్యక్రమాలు గిరిజనులకు గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం కూడా అదే విధంగా గిరిజన సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూపాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే కల్వకుర్తి ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో గిరిజనుల సమస్యలను ప్రస్తావించాలని కోరారు.

ఈ సమావేశంలో కుల గురువు బోజ్యా మహారాజ్, సర్పంచులు సేవ్య నాయక్, రామ్‌చందర్ నాయక్, ప్రియా రమేష్, చిట్టి రమేష్ నాయక్, శీను నాయక్, లక్ష్మి భాష, శ్రీధర్ నాయక్, నీలావతి, లోకేష్ నాయక్, మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్, మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్, హరిచంద్ నాయక్, శ్వేత భూనాథ్, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దత్తత ప్రక్రియ పూర్తి ఇద్దరు చిన్నారులకు కొత్త జీవితం

**- మూడు సంవత్సరాల నిరీక్షణ తర్వాత చిన్నారులను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు**

**- జిల్లా సంక్షేమ అధికారి మహిళా,శిశు సంక్షేమ శాఖ రంగారెడ్డి జిల్లా ఎల్. శ్రీలత**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇద్దరు చిన్నారులకు దత్తత ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన తల్లిదండ్రులు "సి ఏ ఆర్ ఏ" పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని సుమారు మూడు సంవత్సరాలు ఆరు నెలల తర్వాత చిన్నారులను దత్తతగా స్వీకరించారు.

దత్తత ప్రక్రియలో భాగంగా గత నెల రోజులుగా ఫాస్టర్ కేర్ విధానంలో చిన్నారులను తల్లిదండ్రుల వద్ద ఉంచి వారి మధ్య అనుబంధాన్ని పరిశీలించారు. ఈ సమయంలో పిల్లలు తల్లిదండ్రుల మధ్య మంచి అనుబంధం ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు.

దీనితో ఈరోజు తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫైనల్ దత్తత అధికార పత్రాన్ని స్వీకరించారు. ఈ ప్రక్రియలో భాగంగా వచ్చే నెలలోపు చిన్నారులకు జన్మదిన పత్రం కూడా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎల్. శ్రీలత మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు. అనాథ చిన్నారులకు కుటుంబ వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# గాయపడిన జర్నలిస్టుకు సీఐ మహేందర్ రెడ్డి చేయూత

**- మానవత్వం చాటిన ఇబ్రహీంపట్నం సీఐ రిపోర్టర్ నాగేష్‌కు రూ.25 వేల సహాయం**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 16:-**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిగ్ టీవీ రిపోర్టర్ ముచ్చర్ల నాగేష్‌కు ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో నాగేష్ కాలు విరగడంతో ప్రస్తుతం ఆయన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నాగేష్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (హెచ్--143) యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు సీఐ మహేందర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి నాగేష్‌ను పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, టీయూడబ్ల్యూజే (హెచ్--143) నియోజకవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చెరుకూరి రాజు, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, ఎం మహేష్ చారి, చక్రి గౌడ్, మొలుగు శ్రీను, కిషన్, గోవర్ధన్, సైదులు, పి.వెంకటేష్, పి.క్రాంతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాప్‌లో బహిరంగంగా మద్యం విక్రయాలు, అధికారులు పట్టించుకోరా




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-రంగారెడ్డి జిల్లా మంగళపల్లి:** మంగళపల్లి సమీపంలోని సాయి గూడెం గేటు వద్ద ఉన్న ఒక కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిరాణా జనరల్ స్టోర్ పేరుతో నడుస్తున్న ఈ దుకాణంలో బెల్టు షాప్ తరహాలో మద్యం అమ్మకాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా దుకాణంలో మద్యం విక్రయాలు జరుగుతుండటంతో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా యువతకు సులభంగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు, పోలీసులు ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు స్పందించి అక్రమంగా నడుస్తున్న ఈ బెల్టు షాప్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐడెంటి కార్డ్స్ శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లు ఉండేలా చూడాలి కందుకూరు ఎంపిఓ కు వినతి



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి :**కందుకూరు మండలంలోని గ్రామ పంచా యతీల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్ర మాలకు ఏర్పాటు చేసే శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కందు కూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు ఈరోజు కందుకూరు ఎంపిఓ గీతా మేడంకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఉపసర్పంచ్‌ల పాత్ర కూడా ముఖ్యమని,అందువల్ల అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసే శిలాఫలకాలపై వారి పేర్లు కూడా పొందుపరచాలని కోరారు.ఈ వినతిపత్రాన్ని కందుకూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి నరేష్,గౌరవ అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు ఉమ్మడి జంగయ్య,తేజా నాయక్,జనరల్ సెక్రెటరీలు టి.కృష్ణ,డి.శివశంకర్,జాయింట్ సెక్రెటరీలు డి.నవీన్,లావణ్య ప్రవీణ్ కలిసి ఎంపిఓ గీతా మేడంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.రాములు,ఎస్.సంధ్య,ఎం.రవి నాయక్, ఎం.శ్రీధర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అదానిని కాపాడేందుకే ట్రంప్ ముందు మోకరిల్లుతున్న మోడీ"సిపిఐ నేత ఆందోజు రవీంద్ర చారీ

**- ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి"అబ్దుల్లాపూర్ మెట్టు తహసీల్దార్**
**- కార్యాలయం ముందు సిపిఐ ధర్నా**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 16:-రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ అమెరికాలో అదాని గ్రూప్‌పై నమోదైన కేసుల నేపథ్యంలో పెట్టుబడిదారుడు అదానిని రక్షించడానికే ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు మోకరిల్లుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్షంగా దాడులు జరిపి యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నప్పటికీ భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడం విచారకరమన్నారు.
ఇరాన్--అమెరికా--ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా దేశంలో గ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలపై భారంగా మారాయని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60 వరకు, కమర్షియల్ సిలిండర్‌పై రూ.100కు పైగా ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొందరు దళారులు ప్రజల అవసరాలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఇక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువులు, ఆదివాసీలు, దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇరాన్‌పై జరుగుతున్న దాడులను నిలిపివేసి ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, పార్టీ నాయకులు అరుణ, నవనీత, రవి, దౌల రాములు, ఈశ్వర్, యదగిరి, మదు, సైదులు ముదిరాజ్, భైరగోని రాజు గౌడ్, గణేష్, రమేష్, రవి, రమేష్ నాయక్, గోపి, దేవమ్మ, క్రాంతి, లక్ష్మి, వీరేష్, సుధాకర్, రాములు, అడవయ్య, శ్రీను, పాండు, రేణుక, కావేరి, నీలా, అనుష తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ కప్పి నేరుగా రోడ్డుపై దూసుకెళ్తున్న యువత

**- బైక్‌పై ముగ్గురు విద్యార్థులు నెంబర్ ప్లేట్‌కు వాటర్ బాటిళ్లు అడ్డం ట్రాఫిక్‌కు సవాల్ విసురుతున్న యువత**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 16:-రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పట్టణంలో కొందరు యువకులు ట్రాఫిక్ నియమాలను పూర్తిగా విస్మరించి ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రయాణిస్తూ, ట్రాఫిక్ పోలీసులకు తమ వాహనం నెంబర్ ప్లేట్ కనిపించకుండా ఉండేందుకు బైక్ వెనుక భాగంలో వాటర్ బాటిళ్లు అడ్డంగా పెట్టి అతివేగంగా దూసుకెళ్లిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రోడ్డు భద్రతను పూర్తిగా పట్టించుకోకుండా ముగ్గురు ఒకే బైక్‌పై ప్రయాణించడం మాత్రమే కాకుండా, నెంబర్ ప్లేట్‌ను దాచిపెట్టి ట్రాఫిక్ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించడం తీవ్ర ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఇతర వాహనదారులు పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని అంటున్నారు. ఈ తరహా సంఘటనలను గమనించి ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న యువతపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే విద్యార్థులు యువత రోడ్డుపై బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని పలువురు సూచిస్తున్నారు.


# ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి




హైదరాబాద్, మార్చి 16: రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న సాయంత్రం 5 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ లోసన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో
అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ, కార్యనిర్వహక అధ్యక్షులు బాలరాజ్, ప్రధాన కార్యదర్శి
డాక్టర్ అమరేందర్, సంయుక్త కోశాధికారి పెంటయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. హిందువులను ఒకదాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలు అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలన్న లక్ష్యంతో హిందూ మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రజా వ్యాయామం పర్యావరణానికి హితం చేసేదిగా ఉండాలి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే శారీరక వ్యాయామ కార్యక్రమాలు వాతావరణ మార్పులను తగ్గించడంలోనే కాదు, ప్రజల ఆరోగ్యాన్ని, సమానత్వాన్ని కూడా మెరుగుపరచగలవని తాజా అధ్యయనం తెలియజేస్తోంది. న్యూజిలాండ్‌లోని అనే ఒక కొత్త కాన్సెప్చువల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఇది శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు సమస్యలను కలిపి పరిష్కరించడానికి ఒక మార్గదర్శకంగా పనిచేస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ మోడల్ వివరాలను అనే జర్నల్‌లో ప్రచురించారు. శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు అంశాలను వేర్వేరుగా కాకుండా కలిసి పరిష్కరిస్తే, ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మరింత లాభం కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను శారీరకంగా చురుకుగా ఉండేలా చేసే ప్రయత్నాలు సరిపోవడం లేదు. ప్రజారోగ్యం, సమాజ లక్ష్యాలు సాధించాలంటే సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని మొదటి పరిశోధన పత్రం ద్వారా పరిశోధకులు తెలిపారు.
వాహనాలపై ఆధారపడడం తగ్గాలి..ఈ మోడల్ ప్రకారం హీట్‌వేవ్స్, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు బయటకు వెళ్లి వ్యాయామం చేయడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో ప్రజలు నడక, సైక్లింగ్ వంటి కార్యకలాపాలు చేయడం తగ్గుతోంది. పరిశోధకుల ప్రకారం నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం వంటివి పెరిగితే వాహనాలపై ఆధారపడటం తగ్గుతుంది. దీంతో కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. మరొక పరిశోధన పత్రం చీఫ్‌బతీవ వీవఎఱఅఇఅవ జర్నల్‌లో ప్రచురించబడింది. ఇందులో 68 దేశాల డేటాను విశ్లేషించారు. అందులో కనిపించిన విషయం ఏమిటంటే, ధనిక దేశాల్లో ఉన్న సంపన్న పురుషులకు రెక్రియేషనల్ వ్యాయామం చేసే అవకాశాలు ఎక్కువ. పేద దేశాల్లో ఉన్న పేద మహిళలకు ఈ అవకాశాలు చాలా తక్కువ. ఇరువర్గాల మధ్య వ్యత్యాసం సుమారు 40 శాతం వరకు ఉంది. అయితే శారీరక శ్రమతో కూడిన పని మాత్రం పేద వర్గాల్లో ఎక్కువగా కనిపించింది.
అమలు చాలా తక్కువే..అలాగే మూడవ పరిశోధన పత్రం కూడా ప్రచురించబడింది. ఇందులో 200 దేశాల్లో 2004 నుండి 2025 వరకు రూపొందించిన 661 జాతీయ విధానాలను



పరిశీలించారు. అందులో ప్రధానంగా తేలింది ఏమిటంటే, చాలా దేశాలు శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధానాలను రూపొందించాయి. కానీ వాటి అమలు చాలా తక్కువగా ఉంది. 661 విధానాల్లో కేవలం 38.7% (256 విధానాలు) మాత్రమే ఆరోగ్యం, విద్య వంటి మూడు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ శాఖలను కలిపి అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. అంతేకాకుండా పరిశోధకులు 46 మంది కీలక వ్యక్తులతో (ప్రభుత్వ అధికారులు, అకడమిక్‌లు, పాలసీ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు) ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారి ప్రకారం, శారీరక వ్యాయామానికి రాజకీయ ప్రాధాన్యం తక్కువగా ఉండటం అమలు జరగకపోవడానికి ప్రధాన కారణం. అయితే ఇది నెమ్మదిగా పెరుగుతోందని కూడా వారు చెప్పారు. నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే
ఈ రెండు అంశాలను కలిపి చూడడం భవిష్యత్తులో అత్యంత ముఖ్యమని పరిశోధకులు సూచిస్తున్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఇంధన సంక్షోభం.. పెట్రోల్, డీజిల్ లేక పంపులు మూత

**- గ్యాస్ లేక హోటళ్లు బంద్.. ఇంధనం కోసం ప్రజల తిప్పలు**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16 ఇబ్రహీంపట్నం :-ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ఇంధన కొరత తీవ్రంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు గంటల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని పెట్రోల్ పంపులు పూర్తిగా మూతపడటంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక హోటల్ వ్యాపారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంట కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు దొరకకపోవడంతో పలు హోటళ్లు తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భోజనం కోసం వచ్చే ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు.
ఇంధన సరఫరాలో ఏర్పడిన ఈ అంతరాయం వల్ల సాధారణ ప్రజలతో పాటు వ్యాపార వర్గాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# మృత్యువుతో 15 రోజుల పోరాటం... చివరికి మౌనమైన యువజీవితం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:- ఇబ్రహీంపట్నం: జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన కుమారుడు బూడిద సాయికీర్తన్ రెడ్డి కన్నుమూసిన వార్త కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత మార్చి 1వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఎల్బీనగర్ ఫ్లైఓవర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయికీర్తన్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించి వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. గత 15 రోజులుగా ఆయన మృత్యువుతో పోరాడుతూ చికిత్స పొందుతూ ఉన్నారు. అయితే అన్ని ప్రయత్నాలు విఫలమవగా, సోమవారం ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. యువ వయసులోనే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తీరని లోటుగా మారింది. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్నేహితులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.
"ఓం శాంతి సాయికీర్తన్"ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే ధైర్యం కలగాలని పలువురు ప్రార్థిస్తున్నారు

# శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా మహోత్సవం





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 16:-శాసనసభ ప్రాంగణంలో.. తెలంగాణ జాతి గౌరవం, నిరంతర స్ఫూర్తికి నిలువెత్తు ప్రతిబింబంగా, అస్తిత్వం, సంస్కృతికి ప్రతిరూపమైన శక్తి స్వరూపిణి "తెలంగాణ తల్లి" విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి గవర్నర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభ రోజున జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి తో కలిసి గవర్నర్ అసెంబ్లీ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పునరుద్ధరించిన శాసనమండలి భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ అసెంబ్లీ.. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్

**హైదరాబాద్, మార్చి 16:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు(ు(సోమవారం) ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా( ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా (జూ=జు,ౖాఖ=జు, =ూ=జు) విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు



అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ౖూలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్(ౖా==) మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ (===) ఏర్పాటు చేయబోతున్నామని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ(మీవీజు) పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ. 9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ. లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ. 3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రజావానికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. సభలో బీఆర్ఎస్ నిరసనశాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్.. ఎప్పుడైనా వెళ్తా, ఎప్పుడైనా వస్తా: రాజాసింగ్



**హైదరాబాద్, మార్చి 16:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలోకి వెళ్లి బీజేపీ ఎమ్మెల్యేలతో కాసేపు ముచ్చటించారు. బీజేపీ ఎమ్మెల్యేలు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి కార్యాలయంలో కూర్చున్న రాజాసింగ్.. పార్టీ నిర్ణయాలు, విధి విధానాలపై మరోసారి చర్చించారు. బీజేఎల్పీలోకి వెళ్లడంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... 'పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్. ఎప్పుడైనా వెళ్తా, ఎప్పుడైనా వస్తా' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఏ పార్టీలో చేరాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కొన్ని ఛానల్స్‌లో పార్టీలో చేర్చుకోవాలని బీజేపీ నేతలను రాజాసింగ్ బతిమిలాడుతున్నారని వార్తలు వస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే ఎవరు ఎవరిని బతిమిలాడుతున్నారో భవిష్యత్తులో తేలుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా తిరుగుతున్నానని రాజాసింగ్ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, న్నానని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో ఆసక్తికర పరిణామంఅసెంబ్లీ లాబీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈరోజు ఉదయం బీజేపీ ఛాంబర్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ వచ్చారు. అదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయటకు వెళ్తూ రాజాసింగ్‌ను గమనించి సరదాగా సంభాషించారు. 'సస్పెండ్ అయిన వ్యక్తి బీజేఎల్పీ లోపలికి ఎలా వెళ్తారు? బయటకు రా' అని సరదాగా అన్నారు కేటీఆర్. 'మీరు కూడా బీజేపీ ఛాంబర్‌లోకి రావాలి' అంటూ కేటీఆర్‌ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆహ్వానించారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు తెలంగాణకే గర్వకారణం



**హైదరాబాద్:** ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి () కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ) దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ) హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణ( )రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ, తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని అన్నారు.

# అన్నీ అవాస్తవాలు, గందరగోళ మాటలు.. గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే

**హైదరాబాద్, మార్చి 16:** తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ...గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు గోస పడుతున్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గందరగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ



ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచిపెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో తెలంగాణ గేయం తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించకుండా ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని అవమానించారని మండిపడ్డారు. ఎంఐఎం ఎమ్మెల్యేల తీరు సిగ్గుచేటన్నారు. వందేమాతరం వినడానికి ఆసక్తి లేకనా? లేక దేశభక్తి లేకపోవడమా అని ప్రశ్నించారు. వందేమాతరం గేయాన్ని అవమానపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు

# రైతుల సమస్యలు పట్టించుకోరా కాంగ్రెస్ సర్కార్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

**జగిత్యాల, మార్చి 16:** అన్నదాతల సమస్యలను పట్టించు కోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్నను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులతో కలిసి కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ..జగిత్యాల పట్టణంలో రైతులు (సోమవారం) పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జీవన్‌రెడ్డి నాయకత్వం వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొక్కజొన్న రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రైతుల చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడారు. మొక్కజొన్న పంటకు తగిన ధర ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొనుగోళ్లలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం. .మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పంట పండించి మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదని ఫైర్ అయ్యారు. కొనుగోళ్ల ఆలస్యం కావడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నారని పేర్కొన్నారు.



మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో మంచి వ్యవస్థ ఉండేదని జీవన్‌రెడ్డి ప్రస్తావించారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసేవారని గుర్తుచేశారు. అలాగే గత పదేళ్లలో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ సర్కార్‌లో ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావట్లేదని విమర్శించారు. ప్రభుత్వం మళ్లీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతుందని జీవన్‌రెడ్డి తెలిపారు. అయితే ఈసారి పంటకు సరైన ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటను పండించడానికి రైతులు ఎరువులు, విత్తనాలు, నీటి ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేస్తారని, కానీ మార్కెట్లో ధరలు తక్కువగా ఉండటంతో వారికి పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తమ పంటను నిల్వ చేయలేక తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మద్దతు ధర ఇవ్వాలి..ప్రభుత్వం మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పండించిన పంటకు కనీస ధర లభించకపోతే రైతన్నలు ఆర్థికంగా కుంగిపోతారని తెలిపారు. అన్నదాతల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతన్నల నుంచి నేరుగా మొక్కజొన్న కొనాలని ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి కోరారు.

# అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఇల్లెందులో సీఐటీయూ నిరసన ర్యాలీ




**ఇల్లెందు, మార్చి 16 :** చలో హైదరాబాద్‌కు వెళ్తున్న అంగన్‌వాడీలను, రాష్ట్ర నాయకత్వాన్ని అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఇల్లెందులో సీఐటీయూ నాయకులు సోమవారం నిరసన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. ఐసిడిఎస్ వ్యవస్థను బలపర్చాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన రూ. 18 వేల వేతనం చెల్లించాలని, వేసవి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో నేడు హైదరాబాద్ ఇందిరాపార్క్ కు బయల్దేరుతున్న అంగన్‌వాడీ టీచర్లను, రాష్ట్ర నాయకత్వాన్ని, ప్రధాన కార్యదర్శి జయలక్ష్మిని అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. దానికి నిరసనగా ఇల్లెందు పురవీధుల్లో సిఐటియు ప్రదర్శన నిర్వహించి, జగదాంబ సెంటర్ నందు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈసం వెంకటమ్మ, అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఎక్కడికక్కడ మంత్రులకు ఈ బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీ వ్యవస్థను బలపరిచే విధంగా బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ సభలో జిల్లా నాయకులు ఎస్‌కే ఫాతిమా, బత్తుల దేవేంద్ర, చింత రాంబాయి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్. సుశీల, పి. వెంకటమ్మ, ఈ. రమకుమారి, సరిత, రేణుక, సమత, వెంకటలక్ష్మి, శారద పాల్గొన్నారు.

# మహిళలకు రంజాన్ రేషన్ కిట్స్, చీరలు పంపిణీ





**మంచిర్యాల, మార్చి 16:** రంజాన్ పండుగ సందర్భంగా.. హైదరాబాద్ లోని అన్వర్ ఉల్ ఉలూశీ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు పెద్ద ఎత్తున 1500 మంది మహిళలకు రేషన్ కిట్లు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా అదిలాబాద్ జిల్లా జైనూర్ పట్టణం నందు 1500 మంది మహిళలకు రేషన్ కిట్స్ అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరీమణులకు ఈ రంజాన్ కిట్లు అందించడం మాకు గొప్ప సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.

సమాజంలో సామరస్యం పెంపొ ందించడంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తున్నాడని అన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు: రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు.

**హైదరాబాద్, మార్చి 16 ():** రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ప్రాంతంలో జరిగిన ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ కేసులో జరిగిన పరిణామాలు, డ్రగ్స్ వినియోగం, రక్త పరీక్షల ఫలితాలు, పార్టీలో పాల్గొన్నవారి వివరాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుకు సంబంధించిన పోలీసుల రిమాండ్ రిపోర్టులో పలు కీలక అంశాలు బయటపడ్డాయి. ముఖ్యంగా స్విమ్మింగ్ పూల్ దగ్గర డ్రగ్స్‌తో పాటు మద్యం పార్టీ జరిగినట్లు పోలీసులు తమ రిపోర్టులో పేర్కొన్నారు. పార్టీలో పాల్గొన్నవారు లిక్కర్‌తో పాటు డ్రగ్స్ తీసుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నారని చెప్పారు. డ్రగ్స్ పార్టీకి ముందుగానే ప్లాన్..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ పార్టీ ముందుగానే ప్లాన్ చేసినట్లు తెలిపారు. పార్టీలో ఉన్నవాళ్లు లిక్కర్‌తో పాటు డ్రగ్స్ తీసుకున్నట్లు ఒప్పుకున్నారని అన్నారు. మరోసారి ఎర్రగడ్డ ఆస్పత్రిలో అందరికీ రక్తనమునాలతో పరీక్షలు నిర్వహించామని చెప్పారు. రెండోసారి పరీక్షలు చేసిన సమయంలో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని అన్నారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడిందని చెప్పారు. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలు కొకైన్ తీసుకున్నట్లుగా రిపోర్టులో వచ్చిందని వెల్లడించారు. ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలిందని పోలీసులు పేర్కొన్నారు. నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవిలకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని పోలీసులు వివరించారు. ఈ పార్టీలో మద్యం, కొకైన్ కలుపుకొని తాగారని అన్నారు. పైలట్ రోహిత్ రెడ్డినే వీరందరికి వీకెండ్ డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇంకా రిమాండ్ రిపోర్టులో పోలీసులు



పలు అంశాలను ప్రస్తావించారు. మేము వారించినా కాల్పులు జరిపారు: పోలీసులుఫామ్‌హౌస్‌లోకి వెళ్లగానే మొదటగా తుపాకీ శబ్దాలు వినపడ్డాయని పోలీసులు తెలిపారు. 'తుపాకీ కాల్పుల శబ్దాలు విని వెంటనే మేమంతా అప్రమత్తమయ్యాం. కాల్పులు జరపొద్దని, ఎలాంటి చర్యలు తీసుకోమని మేము గట్టిగా చెప్పాం. మేము చెప్పినప్పటికీ కూడా మరో రెండు సార్లు తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించాయి. మరోవైపు మీరు కాల్పులు జరపండి.. నేను మొత్తం చూసుకుంటాను.. ఏం జరిగినా నాదే బాధ్యత అంటూ ఫాంహౌస్ నుంచి మాకు గట్టిగా వినపడింది.ే సెర్చ్ వారెంట్లను రోహిత్ రెడ్డికి ఇచ్చాం. బాత్ రూం దగ్గర ఉన్న నమిత్ శర్మ చేతిలో తుపాకీని మేము స్వాధీనం చేసుకున్నాం. బుల్లెట్ షెల్స్ పట్టుకొని మరొకరు ఉన్నారని, అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నాం. ఫామ్‌హౌస్‌లో ఓ మహిళతో పాటు పదిమందిని అదుపులోకి తీసుకున్నాం. జర్మనీకి చెందిన రివాల్వర్ - 32ని స్వాధీనం చేసుకున్నాం. 11 మందిని వేర్వే గా విచారించాం. ఎవరు కూడా డ్రగ్స్ తీసుకోలేదని చెప్పి బుకాం ఖంచే ప్రయత్నం చేశారు. అందరిని పదేపదే విచారించడంతో సిల్వర్ శరత్ కుమార్ డ్రగ్స్ తీసుకున్నట్లుగా ఒప్పుకున్నారు. అతన్ని పరిశీలించినప్పుడు రెండు గ్రాముల కొకైన్ బయట పడింది' అని పోలీసులు వెల్లడించారు. సిమ్లా నుంచి డ్రగ్స్..కొకైన్ ఎవరు తెచ్చారనే విషయాన్ని వారిని ముందుగా అడిగితే చెప్పలేదని పోలీసులు తెలిపారు. పైలట్ రోహిత్ రెడ్డి డ్రైవర్‌ను విచారించినప్పుడు కొకైన్ ఎవరు తెచ్చారనే విషయం బయటపడిందని అన్నారు. 'ఈ డ్రగ్స్ కోసం కొంత డబ్బును కొందరికి ఇచ్చినట్లు డ్రైవర్ ఒప్పుకున్నారు. కొకైన్ తానే తెచ్చానని కౌశిక్ ఒప్పుకున్నారు. సిమ్లా బిజినెస్ ట్రిప్‌నకు వెళ్లినప్పుడు తాను కొకైన్ తీసుకువచ్చానని చెప్పారు. సిమ్లాలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఈ డ్రగ్స్ కొన్నట్లుగా తెలిపారు. డ్రగ్స్ పార్టీ కోసమే కొకైన్‌ను తీసుకువచ్చినట్లు కౌశిక్ చెప్పారు. డ్రగ్స్ ఒక్కొక్క గ్రామ్‌కి రూ. 15000లు చెల్లించి కొనుగోలు చేసినట్లు కౌశిక్ చెప్పారు. 11 మందికి డ్రగ్ లైవ్ కిట్స్ ద్వారా టెస్టులు చేశాం. అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి, రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మ, రోహిత్‌రెడ్డిలకు డ్రగ్స్ పాజిటివ్‌గా వచ్చింది. కాల్పులు జరిపిన నమిత్ శర్మని అరెస్ట్ చేశాం. ఈ కాల్పులు జరిపిన తుపాకీని పైలట్ రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డికి చెందినదిగా గుర్తించాం. లైసెన్సు రివాల్వర్ నితీశ్‌రెడ్డి వద్ద ఉండాల్సిందని.. కానీ నమిత్ శర్మ వద్దకు వచ్చింది. ఉద్దేశపూర్వకంగానే కాల్పులు జరిగినట్లు నమిత్ శర్మ చెప్పారు. ఫామ్‌హౌస్‌లోకి వస్తున్న పోలీసులను భయభ్రాంతులకు గురిచేయడానికే కాల్పులు జరిపినట్లు నమిత్ శర్మ తెలిపారు. కాల్పులు జరిపి ఫామ్‌హౌస్ నుంచి తప్పించుకొని పారిపోవాలని వారు ప్లాన్ చేశారు. తుపాకీతో కాల్పులు చేసి పోలీసులను తీవ్రంగా గాయపరచాలని అనుకున్నారు' అని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక


## రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి నిర్మాణం



**అమరావతి, మార్చి16:** రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రాజధాని అమరావతిని నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలిక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం చోటు చేసుకుంది. టవర్ –1కు మొదటి స్టీల్ దయాగ్రిడ్‌ను అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో జీఏడీ, హెచ్‌డీలకు మొత్తం 5 టవర్లు దయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నామని చెప్పారు.జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం 53 లక్షల చదరపు అడుగు బిల్డప్ ఏరియాతో ఈ ఐదు టవర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్ల నిర్మాణం ప్లాన్ చేశామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకే చోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు.2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతోపాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు సైతం ప్రారంభమయ్యాయన్నారు. రాజధాని అమరావతిలో దయాగ్రిడ్ విధానంలో ఐదు ఐకానిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

## మద్యం స్కాం కేసులో మరో కీలక పరిణామం.. మరో నిందితుడిని విచారిస్తున్న సిట్


అమరావతి, మార్చి 16 : ఏపీ మద్యం స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్‌రెడ్డిని సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న అతన్ని విజయవాడలోని సిట్ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. మద్యం ముడుపుల వ్యవహారంలో షెల్ కంపెనీల ద్వారా భారీగా నగదు లావాదేవీలు జరిగాయని సిట్ అధికారులు ఇప్పటికే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ముప్పిడి అవినాశ్‌రెడ్డి పాత్రపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణ..మద్యం కేసులో అరెస్టయిన ముప్పిడి అవినాశ్‌రెడ్డి గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కోర్టు అనుమతితో అతన్ని సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం భద్రతా ఏర్పాట్ల మధ్య అతన్ని విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. అక్కడ ప్రత్యేక విచారణ గదిలో అధికారులు అతన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణ రెండు రోజుల పాటు కొనసాగనుంది. రేపు, ఎల్లుండి కూడా ముప్పిడి అవినాశ్‌రెడ్డిని ప్రశ్నించనున్నారు. అతని నుంచి మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఏ7 నిందితుడిగా ముప్పిడి అవినాశ్‌రెడ్డిఈ కేసులో ముప్పిడి అవినాశ్‌రెడ్డి ఏ––7 నిందితుడిగా ఉన్నారు. మద్యం ముడుపుల వ్యవహారంలో అతను కీలక పాత్ర పోషించినట్లు సిట్ విచారణలో బయటపడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అక్రమంగా




వచ్చిన డబ్బును షెల్ కంపెనీల ద్వారా తరలించడం, లావాదేవీలు నిర్వహించడం వంటి కార్యకలాపాల్లో అతని పాత్ర ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం మద్యం వ్యాపారంలో వచ్చిన ముడుపులను వివిధ మార్గాల్లో తరలించేందుకు ప్రత్యేకంగా కొన్ని కంపెనీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీల ద్వారా డబ్బును ఒకచోట నుంచి మరోచోటికి మళ్లించడం జరిగిందని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఏ––1 రాజ్ కసిరెడ్డికి సమీప బంధువుముప్పిడి అవినాశ్‌రెడ్డి ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1 రాజ్ కెసిరెడ్డికి సమీప బంధువు అని సిట్ అధికారులు తెలిపారు. కుటుంబ సంబంధం కారణంగానే మద్యం అక్రమాల వ్యవహారంలో అతనికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు అనుమా నిస్తున్నారు. రాజ్ కెసిరెడ్డి నిర్వహించిన వ్యాపార కార్యకలాపాల్లో అవినాశ్‌రెడ్డి కీలకంగా పాల్గొన్నారని సిట్ అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అక్రమంగా వచ్చిన డబ్బును భద్రపరచడం, మళ్లించడం, షెల్ కంపెనీల ద్వారా అకౌంట్లలో చూపించడం వంటి వ్యవహారాల్లో అతని పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మద్యం ముడుపుల తరలింపుమద్యం ముడుపులను నేరుగా తరలించకుండా వాటిని కంపెనీల పేర్లతో లావాదేవీలు జరిగినట్లు చూపించి అక్రమంగా మళ్లించినట్లు తెలుస్తోంది. వీటి ద్వారా అక్రమంగా వచ్చిన డబ్బును చట్టబ ద్ధంగా వచ్చినట్లుగా చూపించే ప్రయత్నం చేస్తారు. ఈ కేసులో కూడా అలాంటి పద్ధతి ఉపయోగించినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు. ముప్పిడి అవినాశ్‌రెడ్డి ఈ షెల్ కంపెనీల నిర్వహణలో కీలకంగా వ్యవహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. కంపెనీల ఖాతాల ద్వారా భారీ మొత్తంలో డబ్బు బదిలీలు జరిగాయని అధికారులు గుర్తించారు.

## అమరజీవి విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం

అమరావతి, మార్చి 16: అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందన్నారు. రాజధానిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు.ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో



ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు.పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు.అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.లుగు జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవితెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు.

## ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం.. ఒక రాష్ట్రం



**అమరావతి, మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు.యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు.ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## జగన్‌రెడ్డిని సీమ నుంచి వెలివేయాలి



**అనంతపురం:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని రాయలసీమ నుంచి వెలివే యాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవ ర్గానికి జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా.. ఆదివారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాలవ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్ పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గానికి వర్తింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ఈ పథకానికి 2019లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని కొనసాగించకుండా సీమ ప్రజలకు ద్రోహం చేసిందని విమర్శించారు.ఇంతటి ద్రోహానికి పాల్పడ్డ నయవంచకుడు జగన్‌రెడ్డిని భవిష్యత్తులో అధికారం దరిదాపుల్లోకి రాకుండా చూడాల్సిన బాధ్యత సీమ ప్రజలపై ఉందని అన్నారు. గ్రామీణుల జీవితాలతో చెలగాటమాడిన జగన్‌ను రాయలసీమ నుంచి వెలివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ నాగల్లీ రాజు, ఎంపీడీఓ దాసనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ధనంజయ, నాయకులు మోహన్‌రెడ్డి, మల్లికార్జున, గంగాధర్, శ్రీరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం, హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**రాజమండ్రి, మార్చి 16:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన కడియం నర్సరీలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో రాజమండ్రి జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నర్సరీలో పనిచేసే మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు 2024 అక్టోబర్‌లో చోటుచేసుకుని ఏపీవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితులపై ఉన్న ఆధారాలు, పోలీసుల దర్యాప్తు నివేదికలను పరిశీలించిన అనంతరం ఈ సంచలన తీర్పును ప్రకటించారు. నిందితులు అందరూ 19 ఏళ్ల నుంచి 26 సంవత్సరాల మధ్య యువకులని పోలీసులు తెలిపారు.కడియం మండలం బుర్రిలంకలో ఘటన.ఈ దారుణ ఘటన తూర్పుగోదావరి జిల్లాలోని కడియం మండలం బుర్రిలంక గ్రామ పరిధిలోని ఓ నర్సరీలో జరిగింది. అక్కడ పనిచేస్తున్న 43 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు దారుణంగా అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మహిళ ప్రతిరోజు మాదిరిగానే నర్సరీ పనులకు వెళ్లిన సమయంలో నిందితులు ఆమెపై దాడి చేసి గ్యాంగ్‌రేప్‌నకు పాల్పడ్డారు. అనంతరం తమ నేరాన్ని దాచేందుకు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మహిళల భద్రతపై కూడా పెద్ద చర్చ జరిగింది.అక్టోబర్ 15న మిస్సింగ్ కేసు.ఈ ఘటనపై మీడియాతో మాట్లాడిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కేసు వివరాలను వెల్లడించారు. బాధిత మహిళ అక్టోబర్ 15వ తేదీన



కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. బాధిత మహిళ చివరిసారిగా ఎక్కడ కనిపించిందో, ఎవరిని కలిసిందనే వివరాలను సేకరించామని అన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.అక్టోబర్ 16న ఆలమూరులో మృతదేహం గుర్తింపుపోలీసుల దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 16వ తేదీన ఆలమూరు ప్రాంతంలో ఓ మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం అది కనిపించకుండా పోయిన మహిళదేనని పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని పరిశీలించిన తర్వాత ఇది సాధారణ మరణం కాదని, అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు కేసును మరింత వేగంగా విచారించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, స్థానిక సమాచారంతో నిందితులను గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు చేశారు.అక్టోబర్ 30న నలుగురు నిందితుల అరెస్ట్‌ఈ కేసు దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో అక్టోబర్ 30వ తేదీన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. నిందితులు అందరూ యువకులేనని పోలీసులు తెలిపారు. వారి వయస్సు 19 నుండి 26 సంవత్సరాల మధ్య ఫోరెన్సిక్ నివేదికలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా కేసు దర్యాప్తు పూర్తి చేశారు.నిందితులకు జీవిత ఖైదుఈ కేసులో ఉన్న ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం రాజమండ్రి జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఈ తీర్పు బాధిత కుటుంబానికి కొంత న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు ఇది గట్టి హెచ్చరికగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో సాక్ష్యాలతో నిరూపించడం వల్లే త్వరగా తీర్పు వచ్చిందని బాధితురాలి కుటుంబ సభ్యులు చెప్పారు.జిల్లాలో తగ్గిన పోక్సో కేసులుమీడియా సమావేశంలో రాజమండ్రి ఎస్పీ నరసింహ కిషోర్ మరో ముఖ్య అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇటీవల రాజమండ్రి జిల్లాలో పోక్సో కేసులు తగ్గాయని తెలిపారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ పెంచడం వల్ల ఈ కేసులు తగ్గుతున్నాయని వివరించారు.

## యాగశాల ప్రవేశంతో శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలకు శ్రీకారం



**నంద్యాల, మార్చి 16:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి.(సోమవారం) ఉదయం ఆలయ యాగశ ాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు.భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో ఈరోజు నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం: హోంమంత్రి అనిత




**అనకాపల్లి, మార్చి 16:** నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు హోం మంత్రి. అనంతరం అనిత మాట్లాడుతూ.. మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు మనమంతా కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

## 240 ప్రాంతాల్లో అభివృద్ధి పనులు.. ప్రజలే ప్రారంభిస్తారు



**నెల్లూరు, మార్చి 16:** జిల్లాలో అభివృద్ధి పనులపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి() కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునిర్వహించిన సమావేశంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఉత్తమ ర్యాంక్ లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో రూ.613 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటిలో కొన్ని పూర్తయ్యాయని.. మరికొన్ని శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.నగర పరిధిలో మొదటి ఏడాది రూ.42 కోట్లతో 339 అభివృద్ధి పనులను 60 రోజుల్లోనే పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. రెండో ఏడాది రూ.27 కోట్లతో 240 పనులు చేపట్టామని.. చెప్పిన ప్రకారం వాటిని కూడా 60 రోజుల్లో పూర్తి చేసినట్లు వెల్లడించారు. పడారుపల్లిలో ఈ పనుల ప్రారంభోత్సవం జరుగనుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఇది సాధ్యమైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు కష్టపడి పనిచేశారని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములను చేశామని వివరించారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30, ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD, LBNAGAR R R DIST , TELANGANA.
Published from BATTU PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876